# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 15-03-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-03-15 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-03-16 | 2022-03-17 | 2022-03-18 | 2022-03-19 | 2022-03-20 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.2 | 35.6 | 35.8 | 36.1 | 36.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 19.4 | 19.6 | 19.9 | 19.6 | 20.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 58 | 60 | 63 | 65 | 70 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 41 | 39 | 40 | 37 | 41 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 4.0 | 4.0 | 4.0 | 4.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 220 | 230 | 210 | 200 | 210 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 7 | 6 | 7 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 35-37 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 19-20 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

కాయ దశలో ఉన్న వేరుశనగ పొలాల్లో అడవి పందులు నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకోడాన్ వంటి రసాయనాలను, పంది కొవ్వును, సల్ఫర్ పొడిని రక్షణ కంచెకు పూసి రాత్రి పూట టపాకాయలను పేల్చాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

మామిడిలో రసం పీల్చు పురుగుల నివారణగా థయోమిథాక్సాం @ 0.2గ్రా. (లేక) డైమీథోయేట్ @2 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతవాతావరణంవేరుశనగలో ఆలస్యంగా ఆశించు ఆకుమచ్చ ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా సాఫ్@ 2 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత ఆశించేందుకు అనుకూలం. నివారణకు క్లోరిపైరిఫాస్ @ 2.5 మి.లీ. (లేదా) ప్రొఫెనోఫాస్2మి.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| గింజెల్లి | • ప్రస్తుత వాతావరణంలో నువ్వులలో బూడిద తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా నీటిలో కరిగే గంధకం @ 3 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| చెరుకుగడ | ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనుకూలం. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొ.న కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |
| పశుగ్రాసం మేజ్ | • ప్రస్తుతం వేసవి పంటగా గడ్డి జొన్న, గడ్డి మొక్కజొన్న వంటి పంటలు విత్తుకొనే రైతులు బాల్య దశలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా బాల్య దశలో వేపనూనె 5 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకొని 15 రోజుల తరువాత థయోడికార్బ్ 2 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు చొ.న తోటలకి నీరు అందించాలి. దీని వలన పిందె పెరుగుదల బాగా వుండి పిందె రాలుట తగ్గుతుంది. |
| మిరప | • ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున మిరప పంటలో తామర పురుగులు మరియు తెల్ల నల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. తామర పురుగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. (లేదా) స్పైనోసాడ్ 0.25 మి.లీ (లేదా) డైమిథోయేట్ 2 మి.లీ. / లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. తెల్లనల్లి నివారణగా డైకోఫాల్ 5 మి.లీ. (లేక) ఒమైట్ 1 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |

## కోళ్లు ప్రత్యేక సలహా:

| కోళ్లు | కోళ్లు ప్రత్యేక సలహా |
|---|---|
| చికెన్ | • అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ఉష్ణోగ్రతలను నియంత్రించేలా షెడ్లలో స్ప్రింక్లర్లను అమర్చి ఉష్ణోగ్రతలు పెరగకుండా చూడాలి. • షెడ్లపై కొబ్బరి మట్టల వంటి వృక్ష సంబంధ వ్యర్థాలతో కప్పాలి. • అన్ని వయసుల కోళ్ళకు చల్లటి త్రాగు నీరు అందుబాటులో ఉంచి గాలి, వెలుతురు ప్రసరించేల జాగ్రత్త వహించాలి. షెడ్లలో అమ్మోనియా వాసన రాకుండా ఫ్యాన్లు మరియు కూలర్లు అమర్చి చల్లని సమయాల్లో ఆహారాన్ని అందించాలి |